# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

భత్యాలు – తొమ్మిదవ వేతన సవరణ సంఘు సిఫార్సులు – కరవు భత్యం – 2010 సవరించిన వేతన శ్రేణులలో సవరణ – ఉత్తర్వులు – జారీ.

---

## ఆర్థిక (వేతన సంఘుం I ) శాఖ

ప్ర.భుత్వ ఉత్తర్వు (ఎం.ఎస్.) నం. 63 తేది 09-03-2010

పరిగణన పత్రాలు

1. ప్రభుత్వ ఉత్తర్వు (ఎం.ఎస్.) నం. 438 సాధారణ పరిపాలన (ప్రత్యేక ఎ) శాఖ తేది 07-07-2008
2. ప్రభుత్వ ఉత్తర్వు(ఎం.ఎస్.)నం. 483 సాధారణ పరిపాలన (ప్రత్యేక ఎ) శాఖ తేది 12-10-2009
3. ప్రభుత్వ ఉత్తర్వు(ఎం.ఎస్.)నం. 372 ఆర్ధిక (వేతన సవరణ సంఘుం ) శాఖ తేది 13-11-2008
4. ప్రభుత్వ ఉత్తర్వు(ఎం.ఎస్.)నం. 104 ఆర్ధిక (వేతన సవరణ సంఘుం ) శాఖ తేది 31-03-2009
5. ప్రభుత్వ ఉత్తర్వు(ఎం.ఎస్.)నం. 265 ఆర్ధిక (వేతన సవరణ సంఘుం ) శాఖ తేది 26-10-2009
6. ప్రభుత్వ ఉత్తర్వు(ఎం.ఎస్.)నం. 52 ఆర్ధిక (వేతన సవరణ సంఘుం ) శాఖ తేది 25-02-2010

---

**<u>ఉత్తర్వు : -</u>**

మొదటి పరిగణన పత్రంలో తొమ్మిదవ వేతన సవరణ సంఘూన్ని ఏర్పాటు చేసి, శ్రీ సి.ఎస్. రావు ఐ.ఎ.ఎస్ (రిటైర్డ్) వారిని వేతన సవరణ సంఘు కమీషనర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.. రెండవ పరిగణన పత్రంలో వేతన సవరణ సంఘు విధివిధానాలను విస్తృతం చేసిఅదనంగా మరికొన్ని విధులు చేరుస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.వేతన సవరణ సంఘుం తన నివేదికను 05-12-2009 ప్రభుత్వానికి సమర్పించింది.

2. తొమ్మిదవ వేతన సవరణ సంఘుం ఇతర సిఫార్సులతో పాటు, కరవుభత్యం పై ఈ క్రింది సిఫార్సులు చేసింది –

01-01-2009 నుండి రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు సవరించిన వేతనాలలో, కేంద్రప్రభుత్వం మంజూరు చేసిన ప్రతి ఒకశాతం కరవు భత్యానికి 0.856 శాతం చొప్పున మంజూరు చేసేది.

3. పై సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించింది. తదనుగుణంగా, 01-01-2009 నుండి రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు సవరించిన వేతనాలలో, కేంద్రప్రభుత్వం మంజూరు చేసిన ప్రతి ఒకశాతం కరవు భత్యానికి

0.856 శాతం చొప్పున మంజూరు చేస్తూ ఆజ్ఞాపించడమైనది. ఫలితంగా 2005 సవరించిన వేతన శ్రేణులలో 1.1.2009, 1.7.2009 తేదిలనుండి మంజూరైన కరవు భత్యాన్ని 2010 సవరించిన వేతన శ్రేణులలో ఈ క్రింది విధంగా సవరించడమైనది –

| అమలయ్యే తేది | కేంద్రప్రభుత్వం జారీచేసిన కరవు భత్యం శాతం | 2010 సవరించిన వేతన శ్రేణులలో కరవు భత్యం శాతం | |
|---|---|---|---|
| | | కరువు భత్యం శాతం | సంచిత శాతం |
| 01-01-2009 | 6 (22-16) | 5.136 | 5.136 |
| 01-07-2009 | 5 (27-22) | 4.280 | 9.416 |

4. 2010 సవరించిన వేతన శ్రేణులలో వేతనం పొందుతున్న అందరి ప్రభుత్వోద్యోగులకు, స్థానిక సంస్థల, ఎయిడ్డైడ్ సంస్థల ఉద్యోగులకు సంస్థల వర్క్ ఛార్జిడ్ ఉద్యోగులకు పై ఉత్తర్వులు వర్తిస్తాయి.

5. 2005 సవరించిన వేతన శ్రేణులలో వేతనం పొందుతున్న ఉద్యోగులకు, ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలల్లో, విశ్వవిద్యాలయాలలో పనిచేస్తూ యు.జి.సి. లేదా ఐ.సి.ఏ. ఆర్. లేదా ఏ.ఐ.సి.టి.ఇ. వేతన శ్రేణులలో వేతనం పొందుతున్న భోదన సిబ్బందికి, ఆలిండియా సర్వీస్ అధికారులకు పై ఉత్తర్వులు వర్తించవు.

6. మూడవ పేరాలో పేర్కొన్న కరవు భత్యం 2010 సవరించిన వేతన శ్రేణులలో జీతం తో బాటు క్లైం చేయవలసి ఉంటుంది. నాలుగు, ఐదు పరిగణన పత్రాలలో ఇది వరకు మంజూరైన కరువు భత్యం మొత్తం 31-12-2010 వరకు ఇప్పుడు సవరించిన కరువుభత్యం మొత్తంలో నామమాత్రం గా సర్దుబాటు అవుతుంది. ఈ సవరించిన కరవు భత్యం బకాయిలు 2010, ఫిబ్రవరి నెలకు 2010-2011 ఆర్ధిక సంవత్సరంలో ఉద్యోగుల భవిష్యనిధికి జమ చేయబడతాయి.

7. ఈ ఉత్తర్వులు ఇంటర్నెట్ లో లభ్యమవుతుంది. దీనిని htpp://www.aponline.gov.in, htpp://www.apfinace.gov.in నుండి పొందవచ్చు.

**( ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు మరియు వారి పేరిట)**

**జి. సుధీర్**

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి

ఆంధ్రప్రదేశ్ మహాగణకులవారికి

ఇతర అడ్రస్ ఎంట్రీలు

//ఉత్తర్వులమేరకు పంపడమైనది//



విభాగాధికారి